Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL/2024/86143

Associate Editor: K L KRISHNAM RAJU | Volume: 6 | Issue : 96 | Friday 14.03.2025 | Price : Rs.3/- | Pages : 4

అసోసియేట్ ఎడిటర్ కే ఎల్ కృష్ణంరాజు | సంపుటి: 6 | సంచిక : 96 | శుక్రవారం 14. 03. 2025 | వెల : రూ.3/- | పేజీలు 4

WANTED
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి. అనుభవం,అర్హతను భట్టి ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి సెల్: 9440815774

విద్యుత్ వినియోగం ఆధారంగానే ప్రజల అభివృద్ధిని...

# లెక్కిస్తారు



## విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చింది టీడీపీనే : ముఖ్యమంత్రి

అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** ప్రపంచ వ్యాప్తంగా ఎక్కడైనా విద్యుత్ వినియోగం ఆధారంగానే ప్రజల అభివృద్ధిని లెక్కిస్తారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఏపీ శాసనసభలో విద్యుత్ రంగంపై లఘు చర్చలో సీఎం మాట్లాడుతూ.. కొన్నేళ్లుగా విద్యుత్ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయన్నారు. గతంలో కరెంటు కోతల సమయంలో రైతుల అవస్థలు ప్రత్యక్షంగా పరిశీలించానని.. రైతుల ఇబ్బందులు చూసాక పగటిపూట 9 గంటల ఉచిత విద్యుత్ ఇవ్వాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. విద్యుత్ సంస్కరణలు అమలు చేసేందుకు ప్రయత్నిస్తే ప్రపంచ బ్యాంకు జీతగాడని అవహేళన చేశారన్నారు. అప్పుడే డిస్కమ్‌లు, నియంత్రణ మండలి, ఎనర్జీ ఆడిటింగ్ అనేది మొదలు పెట్టామన్నారు. గతంలో ట్రాన్స్ మిషన్ నష్టాలు 23 శాతం అని దేశంలో తొలిసారి నిర్ధారించింది కూడా ఏపీనే అని అన్నారు. విభజన తర్వాత కరెంటు కోతలు లేని రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దామని తెలిపారు. టీడీపీ హయాంలో చేసిన విద్యుత్ సంస్కరణలు వాడుకుని అప్పట్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని అన్నారు.

**రాష్ట్ర విభజన సమయంలో.. :** ఎన్టీపీఎస్ లాంటి ప్రభుత్వ రంగ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్‌ను 83 శాతం పీఎల్ఎఫ్‌తో నడిపించామన్నారు. చాలా ప్రైవేటు సంస్థలకూ అది సాధ్యం కాదని.. ఈ పరిపాలనా మార్పులు ప్రజలు గుర్తించాలన్నదే తమ అభిప్రాయమన్నారు. గత 30 ఏళ్ల పాలనా సమయాన్ని బేరీజు వేసుకుంటే వాస్తవాలు వెలుగు చూస్తాయని తెలిపారు. విద్యుత్ మిగులు రాష్ట్రంగా ఉన్న ఏపీని లోటు పరిస్థితికి తీసుకెళ్లింది వైసీపీ ప్రభుత్వం అంటూ మండిపడ్డారు. పరిశ్రమలు కరెంటు వాడితే సర్చార్జి విధించిన పరిస్థితి గత ప్రభుత్వానిదన్నారు. 22.5 మిలియన్ యూనిట్ల విద్యుత్ కొరత రాష్ట్ర విభజన సమయంలో ఉందన్నారు.

**ఓ వ్యక్తి ఈగోకు.. :** 2018 నాటికి మిగులు విద్యుత్ రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దామని తెలిపారు. ఏపీలో తలసరి విద్యుత్ వినియోగం 23 శాతం మేర పెరిగిందన్నారు. సౌర, పవన విద్యుత్‌ను 7700 మెగా వాట్లు మేర ఉత్పత్తి చేసిన మొదటి రాష్ట్రం ఏపీనే అని చెప్పుకొచ్చారు. అయితే 2019-24లో అసమర్థ పాలన వల్ల రాష్ట్రంలో మళ్లీ చీకటి రోజులు వచ్చాయన్నారు. ఆలోచన లేకుండా వైసీపీ పీపీఏలను రద్దు చేసేసిందన్నారు. పీపీఏల రద్దు విషయం అంతర్జాతీయ అంశంగా మారిపోయిందన్నారు. దావోస్ లాంటి చోట

మిగతా 2 లో

నాగం గారూ...

## ఎలా ఉన్నారు..?

ఏపీ సీఎం చంద్రబాబు పలకరింపు..!



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత నాగం జనార్ధన్‌రెడ్డిని ఏపీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు మర్యాదపూర్వ కంగా కలిశారు. చాలాకాలం తర్వాత చంద్రబా బును ఏపీ అసెంబ్లీలో గురువారం కలువడంతో నాగంను చంద్రబాబు ఆత్మీయంగా పలకరించారు. నాగం గారు ఎలా ఉన్నారు ? ఆరోగ్యం ఎలా ఉంది? కలిసి చాలారోజులైంది. పిల్లలు ఏం చేస్తున్నారంటూ బాబు ఆరా తీశారు. ఆరోగ్యం కాపాడుకోవాలని సూచించారు. ఓబులాపురం మైనింగ్‌కు సంబంధించి ఉమ్మడి ఏపీలో అప్పటి తెలుగుదేశం నేతలపై కేసులు నమోదైన విషయం తెలిసిందే. ఆ కేసుల

మిగతా 2 లో

అర్థంపర్థం లేని...

## ఆరోపణలు

: బొత్స సత్యనారాయణ



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** ప్రశ్నోత్తరాల సమయంలో ప్రభుత్వం నుంచి సరైన సమాధానాలు రావడం లేదని శాసనమండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణ అన్నారు. 2014 నుంచి జరిగిన స్కామ్ లపై మాట్లాడాలని తాము అడిగామని... అమరావతి భూములు, స్కిల్ డెవలప్ మెంట్ స్కామ్, అగ్రిగోల్డ్ దందాలు అన్నింటిపై విచారణ జరపాలని చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ ను భూబకాసురుడు అని అనడం సరికాదని చెప్పారు. నిరాధార ఆధారాలు చేయడం సరికాదని అన్నారు. కూటమి ప్రభుత్వానికి దశ, దిశ లేదని బొత్స విమర్శించారు. తమపై వచ్చిన ఆరోపణలను తాము ఖండించలేదని... మీ దగ్గర

మిగతా 2 లో

జగన్ చుట్టూ ఉన్న కోటరీ...

## ప్రజలే..: అమర్ నాథ్

విజయసాయిరెడ్డికి గుడివాడ అమర్ నాథ్ కౌంటర్

జగన్ చుట్టూ ఉన్న కోటరీపై విజయసాయి విమర్శలు

మొన్నటి దాకా కోటరీలో ఉండి... ఇప్పుడు కోటరీ గురించి మాట్లాడితే ఎలాగన్న అమర్ నాథ్

విజయసాయి వ్యాఖ్యలను ప్రజలు హర్షిస్తారా? అని ప్రశ్న



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** వైసీపీ అధి, నేత జగన్ చుట్టూ కోటరీ ఉందని... ఆ కోటరీ వల్లే తాను జగన్ కు దూరమయ్యానని మాజీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి నిన్న వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. కోటరీని దూరం పెట్టకపోతే జగన్ కు

మిగతా 2 లో

వైసీపీ హయాంలో యూనివర్సిటీల్లో అనేక...

## అక్రమాలు జరిగాయి

యూనివర్సిటీల్లో తప్పు చేయాలంటేనే...భయపడేలా చర్యలు: మంత్రి లోకేశ

అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల్లో భాగంగా ఆంధ్రా విశ్వవిద్యాలయంలో అక్రమాలపై చర్చ

ఏయూలో అక్రమాలపై విజిలెన్స్ విచారణ జరిపిస్తామన్న మంత్రి లోకేశ్



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** రాష్ట్రంలోని యూనివర్సిటీల్లో తప్పు చేయాలంటేనే భయపడేలా కూటమి ప్రభుత్వ చర్యలు ఉంటాయని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఈరోజు అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల్లో భాగంగా ఆంధ్రా విశ్వవిద్యాలయంలో అక్రమాలపై చర్చ జరిగింది. వైసీపీ హయాంలో అనేక అక్రమాలు జరిగాయని టీడీపీ ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాస్, గణబాబు, వెలగపూడి రామకృష్ణబాబు, జనసేన ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ సభ దృష్టికి తీసుకొచ్చారు. ఈ అంశంపై మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... ఆంధ్రా యూనివర్సిటీలో అక్రమాలపై విజిలెన్స్ విచారణ

మిగతా 2 లో



తెలంగాణకు రావాల్సిన నిధుల గురించి కిషన్ రెడ్డి...

## పట్టించుకోవడంలేదు

తెలంగాణలో నిర్వహించే సమ్మిట్‌కు బరాక్ ఒబామా హాజరయ్యే అవకాశం: రేవంత్ రెడ్డి

ఏప్రిల్‌లో భారత్ సమ్మిట్ నిర్వహించనున్నట్లు వెల్లడి

గాంధీ కుటుంబంతో తనకు మంచి అనుబంధం ఉందన్న రేవంత్ రెడ్డి

మెట్రో రైలు హైదరాబాద్‌కు గేమ్ ఛేంజర్ అన్న రేవంత్ రెడ్డి

హైదరాబాద్, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** తెలంగాణలో 'భారత్ సమ్మిట్' పేరిట ఒక కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఈ సమ్మిట్‌కు అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా తదితరులు హాజరయ్యే అవకాశము ందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఏప్రిల్‌లో మూడు

మిగతా 2 లో

విమర్శల దాడి చేస్తుంటే.. తట్టుకోలేక జగదీశ్‌రెడ్డిని...

## సస్పెండ్ చేశారు



హైదరాబాద్, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు, వాగ్ధానాల భంగంపై విమర్శల దాడి చేస్తుంటే.. కాంగ్రెస్ ప్రభుత్వం తట్టుకోలేక బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిని శాసనసభ నుంచి సస్పెండ్ చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు మండిపడ్డారు. జగదీశ్‌రెడ్డిని

మిగతా 2 లో

# సంపాదకీయం

## మారుతోన్న చైనా.... కాళ్ల బేరానికి

చైనా దేశం టోన్ మార్చింది. అంతర్జాతీయంగా భారత్‌కు పెరుగుతున్న పరపతి ఒకవైపు.. ప్రపంచంలో చైనా ఒంటరిగా మారుతుండటం మరోవైపు.. ఇక, ట్రంప్ చేసే టారిఫ్ వార్‌కి చైనా మార్కెట్లో ముచ్చెమటలు పడుతున్నాయి. భారత్‌లాగా దౌత్యం నేర్చుకోని డ్రాగన్ కంట్రీ.. పొగర్ని తగ్గించుకొని కలిసిపోదామనే పాట పాడుతోంది. ఆర్థికంగా భారత్ పరుగులుపెడుతుంటే.. అనుకున్న లక్ష్యాలు చేరుకోలేక చైనా నానాపాట్లు పడుతుంది. చిన్నా చితకా దేశాలకు అప్పులిచ్చి, వాళ్లను తన గుప్పెట్లోకి లాగాలనుకున్న డ్రాగన్ కంట్రీ.. అంతర్జాతీయంగా అభాసుపాలయ్యింది. స్వదేశంలో సవాలక్షా సమస్యలతో సతమతమవుతోంది. పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లను నమ్ముకుంటే తీవ్రవాదం తప్ప తిరిగొచ్చేది ఏమీ లేదని అర్థమయ్యింది. ఇప్పుడు చైనాకున్న ఒకే ఒక్క దారి.. భారత్‌తో రాజీ పడటమే. అమెరికా వేసే టారిఫ్ బరువులు తట్టుకోవాలంటే.. భారత్ లాంటి భాగస్వామ్యం అత్యవసరం అయ్యింది. బ్రిక్స్ వేదిక ఎలాగూ ఉంది కాబట్టి భారత్‌తో బంధం పెంచుకోవాలని అనుకుంటుంది. చైనా-భారత్‌లు ఒకదానికి ఒకటి అతిపెద్ద పొరుగు దేశాలనీ.. రెండు దేశాలూ ఒకరి విజయానికి ఒకరు దోహదపడే విధంగా భాగస్వాములుగా ఉండాలని చైనా ఎల్లప్పుడూ నమ్ముతున్నట్లు చైనా విదేశాంగ మంత్రి వెల్లడించారు. అందుకే, డ్రాగన్-ఎలిఫాంట్‌లు కలిసి సహకారించుకోవాలని అన్నారు. అయితే, వాంగ్ కేవలం మంత్రి మాత్రమే కాదు, చైనాలో అతిపెద్ద, అధికార పార్టీ అయిన కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ చైనాకు పొలిట్‌బ్యూరో సభ్యుడిగా కూడా వాంగ్ ఉన్నారు. కాబట్టి, ఆయన మాట కచ్చితంగా చైనా అధ్యక్షుడి మాటతో సమానంగానే పరిగణించాల్సి ఉంటుంది. అందుకే, గ్లోబల్ సౌత్‌లో ముఖ్యమైన దేశాలుగా ఉన్న భారత్-చైనాల సాంగత్యం స్ట్రాంగ్ అవ్వాలని కోరారు. ఇక, గ్లోబల్ సౌత్‌లో ఆధిపత్యం, అధికార రాజకీయాలు వంటివి లేకుండా ఇరు దేశాలు బాధ్యతగా వ్యవహరించాలని పిలునిచ్చారు. రెండు దేశాల చట్టబద్ధమైన హక్కులు, ప్రయోజనాలను కాపాడుకోవడమే కాకుండా అంతర్జాతీయ సంబంధాలను నియంత్రించే ప్రాథమిక నిబంధనలను కూడా నిలబెట్టాలని మంత్రి వాంగ్ ఆశించారు. చైనా-భారత్‌లు చేతులు కలిపితే.. అంతర్జాతీయ సంబంధాలలో గొప్ప ప్రజాస్వామ్యానికి ప్రాతినిధులుగా ఉంటామనీ.. గ్లోబల్ సౌత్‌ని బలంగా మార్చుకోడానికి అవకాశాలు బాగా మెరుగుపడతాయని అన్నారు. అయితే, చైనా మంత్రి వాంగ్ చెప్పిన మాటల్లో.. అభివృద్ధి చెందుతున్న రెండు అతిపెద్ద దేశాలుగా.. చైనా-భారత్‌లు ఒకరినొకరు తగ్గించుకునే బదులు ఒకరినొకరు సహకరించుకుందామనే ధోరణి కనిపిస్తోంది. అలాగే, ఒకరినొకరు రక్షించుకోవడానికి బదులుగా ఒకరితో ఒకరు కలిసి పనిచేయాలనే అభిప్రాయం ఉంది. చైనా తన అవసరం కోసం ఎంత ఆత్రుత పడుతుందంటే.. ఇటీవల వరకూ రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలకు కారణమైన సరిహద్దు వివాదాలను ద్వైపాక్షిక సంబంధాలతో ముడిపెట్టొద్దని కోరుతోంది. ఇలాంటి చిన్న చిన్న అంశాలు రెండు దేశాల మధ్య దౌత్యాన్ని మొత్తంగా ప్రభావితం చేయకూడదని అంటోంది. ఈ క్రమంలో.. భారత్-చైనాలు రెండూ పురాతన నాగరికతలని చెబుతూ చారిత్రక సారుప్యతను కూడా తెరమీదకు తీసుకొస్తుంది. అందుకే, న్యాయమైన పరిష్కారం కోసం సరిహద్దు ప్రాంతాల్లో శాంతిని కొనసాగించడానికి రెండు దేశాలకు తగినంత జ్ఞానం, సామర్థ్యం ఉన్నాయంటూ చైనా మైత్రి మంత్రం చదువుతోంది. తూర్పు లడఖ్‌లో సైనిక విరమణ ప్రక్రియను పూర్తి చేయడానికి రెండు దేశాలు ఒక ఒప్పందం కుదుర్చుకున్నాయి. అయితే, ముందుగా భారత్ దీనిపై స్పందించింది. చైనాతో సంబంధాలను నార్మలైజ్ చేయడం కోసం జాగ్రత్తగా నడవాలని కోరుకుంది. అలాగే, ఇటీవల, చైనా విదేశాంగ మంత్రి వాంగ్‌తో జరిగిన సమావేశంలో, భారత విదేశాంగ మంత్రి జైశంకర్ ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. ఇందులో, ఇరుదేశాల మధ్య సంబంధాల్లో పరస్పర విశ్వాసాన్ని పునరుద్ధరించాలనీ.. సరిహద్దు శాంతిని సంయుక్తంగా నిర్వహించాలని నిర్ణయించుకున్నారు. అమెరికాకు చైనాకు మధ్య టారిఫ్‌ల చిచ్చు రాజుకుంది. దీనితో, అమెరికా, చైనా మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు పెరిగాయి. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనా వస్తువులపై 20% సుంకాన్ని విధిస్తున్నట్లు ప్రకటించారు. దీనికి ప్రతిస్పందనగా చైనా.. అమెరికా దిగుమతులపై ప్రతి-సుంకాలను విధించింది. ఈ చర్య ప్రపంచంలోని రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య వాణిజ్య యుద్ధానికి కారణం అయ్యింది. అమెరికా సుంకాలు ప్రపంచ వాణిజ్య సంస్థ నియమాలను ఉల్లంఘిస్తున్నాయని చైనా ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆరోపించింది. అమెరికా-చైనాల మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్నప్పటికీ, పరిష్కారం కోసం ప్రయత్నాలు కూడా చేస్తున్నారు. రాబోయే రోజుల్లో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో ప్రెసిడెంట్ ట్రంప్ మాట్లాడే అవకాశం ఉంది. ఇద్దరు నాయకులు ఇద్దరికీ ప్రయోజనం చేకూరే ఒప్పందంపై చర్చలు జరపుతారనే అంచాలు ఉన్నాయి. ఇవి వాణిజ్య ఉద్రిక్తతలను తగ్గించగలవని, ఆర్థిక అంతరాయాలను నివారించవచ్చని భావిస్తున్నారు. అయితే, ఈ వాణిజ్య యుద్ధం ప్రభావం అంతకుమించింది. అందుకే.. ట్రంప్ టారిఫ్‌లపై మండిపడిన చైనా.. "అమెరికా యుద్ధం కోరుకుంటే అది టారిఫ్ వార్ అయినా, ట్రేడ్ వార్ అయినా, లేదా మరే ఇతర యుద్ధమైనా.. మేము తుది వరకు పోరాడేందుకు సిద్ధం" అని చైనా రాయబార కార్యాలయం తేల్చి చెప్పింది. రెండు దేశాలు ఆర్థిక నష్టాలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. అమెరికా దిగుమతులపై చైనా విధించే సుంకాలు.. అమెరికన్ వ్యాపారాలు, వినియోగదారులను ప్రభావితం చేసే అవకాశం ఉంది. అయితే, చైనా వస్తువులపై అమెరికా విధించే సుంకాలు వల్ల ధరలు పెరిగి, డిమాండ్ తగ్గడానికి దారితీయవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. కాబట్టి, ఈ పరిస్థితుల్లో చైనాకు మరో అతిపెద్ద మార్కెట్‌గా ఉన్న భారత్ సహకారాన్ని డ్రాగన్ కంట్రీ కోరకుంటుంది. అమెరికా, చైనాల మధ్య టారిఫ్ వార్ నడిచినప్పుడు భారత్ భారీగా లాభపడింది. ట్రంప్ మొదటి పదవీ కాలంలో చైనాపై సుంకాలు పెంచిన తర్వాత? భారత్ నుండి అమెరికాకు ఎగుమతులు పెరిగాయి. ఆ సమయంలో అమెరికాకు ఎగుమతులు చేసే దేశాల్లో భారత్ నాలుగో అతిపెద్ద లబ్దీదారుగా నిలిచింది. అలాగే, ప్రస్తుతం చైనా దిగుమతులపై అమెరికా భారీగా సుంకాలు విధించడంతో మరోసారి యూఎస్ ప్రత్నమ్నాయ సరఫరాదారుల కోసం చూస్తుంది. భారత్‌పై కూడా ట్రంప్ పరస్పర సుంకాలు విధించడం.. ఏప్రిల్ నుండి అవి అమల్లోకి వస్తుండగా.. భారత్ తెలివైన స్టెప్ తీసుకుంది. అమెరికా, భారత్ మధ్య ఫ్రీ ట్రేడ్‌ను తీసుకొచ్చే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తుంది. అంటే, ఇరు దేశాల మధ్య వాణిజ్యంలో సుంకాలు నామమాత్రంగా ఉంటాయి. దీనితో ఇప్పుడు ట్రంప్ కూడా భారత్ వైపు మొగ్గారు. ఈ పరిణామంతో భారత్ అమెరికా వాణిజ్య సంబంధాలు మరింత మెరుగ్గా నడుస్తాయి. ఇది కచ్చితంగా చైనా ఆర్థిక వ్యవస్థకు నష్టమనే చెప్పాలి. ప్రస్తుతం ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయంతో ప్రపంచ వాణిజ్య వ్యవస్థపై భారీ ప్రభావం పడే అవకాశం ఉంది. అలాగే, అమెరికా-చైనా మధ్య వాణిజ్య యుద్ధం మళ్లీ మొదలైతే.. అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలైన ఈ రెండు దేశాలపైనే కాకుండా, ప్రపంచ దేశాలపైనా తీవ్ర ప్రభావం పడనుంది. ఈ తరుణంలో.. చైనా భారత్‌ను మచ్చిక చేసుకునే ప్రయత్నం చేస్తోంది. అమెరికాతో చెడినప్పటికీ.. భారత్‌తో వాణిజ్యాన్ని నడిపే విధంగా వ్యూహాలు రచిస్తోంది. ఎందుకంటే, భారతదేశంలో చైనా యాప్‌లు నిషేధానికి గురైనప్పటికీ.. సరిహద్దుల్లో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు వచ్చినప్పటికీ.. భారత్, చైనా మధ్య వాణిజ్యం లాభసాటిగానే సాగింది. ఇటీవల భారతదేశంతో చైనా ద్వైపాక్షిక వాణిజ్య గణాంకాలను చూస్తే.. 2021 నుండి 2022 వరకు, సుమారు వి130 బిలియన్ల వాణిజ్యం జరిగింది. ఇది మునుపటి ఆర్థిక సంవత్సరం కంటే 44 శాతం ఎక్కువ. అలాగే, చైనాకు భారతదేశం ఎగుమతులు కూడా 202-21లో ఉన్న వి17.51 బిలియన్లతో పోల్చుకుంటే.. 2021-22 నాటికి వి26.46 బిలియన్లుగా పెరిగాయి. ఇక, ఒక దేశం ఎగుమతి ప్రధాన దేశంగా ఉండాలంటే.. అది దిగుమతి ప్రధాన దేశంగా కూడా ఉండాలి. దాని ధర కారణంగా చైనా భారతదేశానికి అత్యంత ముఖ్యమైన దిగుమతి వనరు. కాబట్టి, చైనాకు భారత్ అవసరం ఉంది. మరి, చైనా కొత్త బాణీ ఈ బంధాన్ని ఎక్కడ వరకూ తీసుకెళ్తుందో.. ఎప్పటిలాగే, మధ్యలో వదిలేస్తుందో చూడాలి.

## వైసీపీ హయాంలో యూనివర్సిటీల్లో అనేక...

జరిపిస్తామని అన్నారు. ఇన్‌ఛార్జ్ వీసీ ఇప్పటికే విచారణకు ఆదేశించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఆ విచారణ నివేదిక అందిన వెంటనే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ.. గతంలో ఏయూ వీసీగా పనిచేసిన ప్రసాదరెడ్డి వైసీపీ అధ్యక్షుడి తరహాలో వ్యవహరించారని మండిపడ్డారు. ఎంతో పేరున్న ఆంధ్రా విశ్వవిద్యాలయాన్ని రాజకీయ వేదికగా ఆయన మార్చేశారని ఆరోపించారు. ఏపీలోని ఇతర వర్సిటీల ప్రక్షాళన కూడా జరగాలని ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ కోరారు. ఏయూ విషయంలో నిర్దిష్ట కాలంలో విచారణ జరగాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు పేర్కొన్నారు.

**హెడ్మాస్టర్ గుంజీలపై స్పందించిన మంత్రి లోకేశ్.. ఆలోచన బాగుందంటూ అభినందనలు!**

పిల్లల విద్యా పురోగతి అంతంతమాత్రంగా ఉందని, చెప్పిన మాట వినడంలేదని.... పెంట జెడ్పీ హైస్కూల్ హెడ్మాస్టర్ చింత రమణ విద్యార్థులతో గుంజీలు తీసిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ ఘటనపై ఏపీ ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేశ్ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందించారు. అంతా కలిసి పనిచేసి, ప్రోత్సాహం అందిస్తే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అద్భుతాలు సృష్టిస్తారని హెడ్మాస్టరుతో మంత్రి అన్నారు. విద్యార్థులను దండించకుండా అర్థం చేసుకునేలా స్వీయ క్రమశిక్షణ చర్య ఆలోచన బాగుందంటూ ప్రధాన ఉపాధ్యయుడికి లోకేశ్ అభినందనలు తెలిపారు. "విజయనగరం జిల్లా బొబ్బిలి మండలం పెంట జెడ్పీ హైస్కూల్ హెడ్మాస్టర్ చింత రమణ గారు పిల్లల విద్యా పురోగతి అంతంతమాత్రంగా ఉందని, చెప్పిన మాట వినడంలేదని.... విద్యార్థులను దండించకుండా, గుంజీలు తీసిన వీడియో సోషల్ మీడియా ద్వారా నా దృష్టికి వచ్చింది. హెడ్మాస్టరు గారూ! అంతా కలిసి పనిచేసి, ప్రోత్సాహం అందిస్తే మన ప్రభుత్వ పాఠశాలల పిల్లలు అద్భుతాలు సృష్టిస్తారు. వారిని దండించకుండా అర్థం చేసుకునేలా మీ స్వీయ క్రమశిక్షణ చర్య ఆలోచన బాగుంది, అభినందనలు. అందరం కలిసి విద్యాప్రమాణాలు పెంచుదాం. పిల్లల విద్య, శారీరక, మానసిక వికాసానికి కృషిచేసి, వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దాం" అని మంత్రి లోకేశ్ ట్వీట్ చేశారు. దీనికి హెడ్మాస్టర్ చింత రమణ గుంజీలు తీసిన వీడియోను జోడించారు.

## జగన్ చుట్టూ ఉన్న కోటరీ...



భవిష్యత్తు ఉండదని అన్నారు. ఈ వ్యాఖ్యలపై వైసీపీ నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్ నాథ్ స్పందిస్తూ విజయసాయిపై సెటైర్లు వేశారు. వైసీపీలో ఉన్నప్పుడు ఢిల్లీలో ఆయన మాట్లాడిన మాటలకు... ఇప్పుడు విజయవాడలో మాట్లాడిన మాటలకు ఎక్కడా పొంతన లేదని విమర్శించారు. జగన్ చుట్టూ ఉన్న కోటరీ ప్రజలేనని చెప్పారు. అయినా ఏ పార్టీలో కోటరీ ఉండదో చెప్పండని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు చుట్టూ కోటరీ లేదా? అని అడిగారు. మొన్నటి వరకు కోటరీలో ఉన్న మనమే... ఇప్పుడు కోటరీ గురించి మాట్లాడితే ఎలాగని అన్నారు. ఒకరి మీద ప్రేమ పుట్టినప్పుడు.. మరొకరిపై ప్రేమ విరిగిపోతుందని చెప్పారు. ఇప్పుడు విజయసాయికి ఎవరి మీద ప్రేమ పుట్టిందో తెలియదని వ్యాఖ్యానించారు. పార్టీ మారిన వ్యక్తి నుంచి ఇంతకంటే ఏం ఆశిస్తామని అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం మూడు వర్గాలు ఉన్నాయని... ఒకటి కూటమి వర్గం, రెండోది వైసీపీ వర్గం, మూడోది ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ వైపు చూసే వర్గం అని చెప్పారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు కీలక పదవులను అనుభవించిన వాళ్లు ఇప్పుడు పార్టీలు మారుతున్నారని విమర్శించారు. జగన్ అధికారంలోకి వచ్చి ఉంటే పార్టీ నుంచి వాళ్లు వెళ్లిపోయేవారా? అని ప్రశ్నించారు. విజయసాయి వ్యాఖ్యలను ప్రజలు హర్షిస్తారా? అని అడిగారు. ఆయన వ్యాఖ్యలను చూస్తుంటే మళ్లీ రాజకీయాల వైపు చూస్తున్నట్టు అనిపిస్తోందని చెప్పారు.

## విద్యుత్ వినియోగం ఆధారంగానే ప్రజల అభివృద్ధిని...

కూడా పీపీఏలను రద్దు చేయటంపై చర్చ జరిగిందని తెలిపారు. ఒక వ్యక్తి ఈగో కారణంగా రాష్ట్ర ఖజనా నుంచి రూ.9 వేల కోట్లు పీపీఏలకు చెల్లించాల్సి వచ్చిందన్నారు. పోలవరం ప్రాజెక్టు ఆలస్యం వల్ల అందులో జల విద్యుత్ కేంద్రం ఆగిపోయి 960 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి రాలేదన్నారు. వైసీపీ హయాంలో 9 సార్లు విద్యుత్ ఛార్జీల పెంచి ప్రజలపై రూ.32 వేల కోట్ల భారం వేశారని మండిపడ్డారు.

**విద్యుత్ వ్యవస్థపై వైసీపీ వేసిన భారం..**

టారిఫ్ అడ్జస్ట్‌మెంట్, ఫ్యూయల్ సర్చార్జ్ , ట్రూ ఆప్ ఛార్జెస్, ఎలక్ట్రిసిటీ డ్యూటీ అని చెప్పి రూ. 32,166 కోట్లు ప్రజలపై భారం మోపారన్నారు. గత ప్రభుత్వంలో విద్యుత్ వినియోగం కూడా 4.6 శాతం మేర తగ్గిపోయిందని చెప్పారు. వినియోగదారులు, విద్యుత్ వ్యవస్థపైనా గత ప్రభుత్వం వేసిన భారం రూ.1 లక్ష కోట్లు అని తెలిపారు. విద్యుత్ రంగంలో వారసత్వంగా కొన్ని సమస్యలు కూటమి ప్రభుత్వానికి వచ్చాయన్నారు. సెకీ ద్వారా చేసుకున్న పవర్ సప్లై అగ్రిమెంటు రాష్ట్రానికి భారంగా మార్చేశారన్నారు. ఒకసారి సంతకాలు చేసిన తర్వాత ప్రభుత్వంగా దాన్ని వెనక్కు తీసుకోలేమన్నారు. ఇలాంటి ఇబ్బందులు ఉన్నా వాటిని సరిచేసేందుకు ప్రయత్నాలు కూటమి ప్రభుత్వం చేస్తోందని వెల్లడించారు. భూతాపం వల్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి కోసం ప్రయత్నాలు ముమ్మరం అయ్యాయన్నారు. సౌర, పవన, పంప్డ్ స్టోరేజీ, బ్యాటరీ, బయోఫ్యూయెల్ ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను స్మార్ట్ గ్రిడ్ ద్వారా సరఫరా చేయాలని ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు.

**ప్రతీ ఇంటిపై సోలార్ ఫలకాలు...:** విద్యుత్ రంగం విస్తృతంగా పెరిగినందున వ్యయం అనేది గణనీయంగా తగ్గాలన్నారు. గత ఐదేళ్లలో రూ. 5.16 పైసలు ప్రతీ యూనిట్ సగటు విద్యుత్ కొనుగోలు వ్యయం చేశారన్నారు. 2025 ఏప్రిల్ 1 నుంచి యూనిట్ కొనుగోలు వ్యయం రూ4.80కు తగ్గిస్తామన్నారు. వచ్చే విద్యుత్‌ను పొరుగు రాష్ట్రాలకు ఎగుమతి కోసం వినియోగిస్తామన్నారు. దేశం 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేస్తే ఏపీ ఒక్కటే 160 గిగావాట్లను ఉత్పత్తి చేస్తుందని ప్రకటించామన్నారు. పీఎం సూర్యఘర్ కింద ప్రతీ ఇంటిలోనూ విద్యుత్ ఉంటుందన్నారు. డెమాక్రాటైజేషన్ ఆఫ్ ఎనర్జీ అన్నది ఇప్పుడు ఓ కీలక విధానమని తెలిపారు. అలాగే ప్రోస్యూమర్ అన్నది ఇప్పుడు ఓ కొత్త పదమని, ప్రోడ్యుసర్ కమ్ కంజ్యూమర్‌గా ప్రతీ ఇల్లూ మారాలని ఆకాంక్షించారు. 2 కిలోవాట్ల సామర్థ్యంతో సౌర ఫలకాలను ప్రతీ ఇంటిపైనా ఏర్పాటు చేసుకోవాల్సి ఉందన్నారు. వందశాతం మేర సోలార్ రూఫ్ టాప్ విద్యుత్ ఉత్పత్తి రాష్ట్రంగా ఏపీ మారాలన్నారు. ప్రతీ నియోజకవర్గంలో కనీసం 10 వేల ఇళ్లపై సోలార్ రూఫ్ టాప్ రావాలని తెలిపారు. ప్రతీ ఇంటికీ 240 యూనిట్ల మేర విద్యుత్ ఉత్పత్తి అవుతుందని.. ప్రస్తుతం రాష్ట్రంలో సగటు వినియోగం 100 యూనిట్ల మేర ఉంటోందన్నారు. మిగతా విద్యుత్ అంతా డిస్కమ్‌లు కొనుగోలు చేసి డబ్బులు చెల్లిస్తాయని చెప్పారు.

**ఇదే లక్ష్యం... :** 20 ఏళ్ల పాటు ఉచితంగా విద్యుత్ వచ్చే పరిస్థితి ఉంటుందన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, దేవాలయాల్లోనూ సౌర విద్యుత్ ఫలకాలు ఏర్పాటు చేసుకోవాలని కోరుతున్నామన్నారు. ఈ ఏడాది 20 లక్షల ఇళ్లపై ఈ తరహా రూఫ్ టాప్ సోలార్ కనెక్షన్లు పెట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. తద్వారా 1440 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అయ్యే అవకాశం ఉంటుందన్నారు. అటు సోలార్ పంప్ సెట్ల వద్ద కూడా సౌర విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఉందన్నారు. రైతులు కూడా ఈ సౌర విద్యుత్ ఫలకాలను ఏర్పాటు చేసుకోవాలని సీఎం పిలుపునిచ్చారు. సబ్ స్టేషన్లను కూడా పెద్ద ఎత్తున ఏర్పాటు చేయడం ద్వారా పంపిణీ నష్టాలను అరికట్టేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుతం విద్యుత్ సరఫరా, పంపిణీ నష్టాలు 9 శాతంగా ఉన్నాయన్నారు. మిగులు విద్యుత్‌ను గ్రిడ్‌కు అనుసంధానం చేసి ఇతర ప్రాంతాలకు సరఫరా చేస్తామని తెలిపారు. 960 మెగావాట్ల జల విద్యుత్ కూడా పోల వరం ప్రాజెక్టు ద్వారా అందుబాటులోకి వస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

## నాగం గారూ...

విచారణలో భాగంగా విజయవాడ ప్రజాప్రతినిధుల కోర్టుకు నాగం హాజరయ్యారు. ఈ క్రమంలోనే నాగం అసెంబ్లీలోని సీఎం చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఉమ్మడి రాష్ట్రంలోని కేసులను ఎట్టకేలకు కొట్టివేయడంపై బాబు చంద్రబాబు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. ఇద్దరు నేతలు ఉమ్మడి ఏపీలో చేసిన పోరాటాలపై చర్చించారు. నాగం ఫైర్ బ్రాండ్‌గా ఉండేవారని, పార్టీ ఆదేశిస్తే దూసుకెళ్లేవారని బాబు పేర్కొన్నారు. నాల్గోసారి బాబును సీఎంగా చూడడం సంతోషాన్ని ఇచ్చిందని నాగం పేర్కొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలు బాగుండాలని.. తెలుగు ప్రజలు అన్నిరంగాల్లో విజయం సాధించాలన్నదే తన అభిమతమని నాగం తెలిపారు.

## తెలంగాణకు రావాల్సిన నిధుల గురించి కిషన్ రెడ్డి...

రోజుల పాటు నిర్మహించే ఈ సమ్మిట్‌కు అరవై దేశాల నుండి ప్రతినిధులను ఆహ్వానిస్తున్నట్లు వెల్లడించారు. విదేశాంగ శాఖ అనుమతుల కోసం కేంద్ర మంత్రి జైశంకర్‌ను కలవనున్నట్లు చెప్పారు. గవర్నర్ ప్రసంగంపై చర్చ జరుగుతున్న సమయంలో కేసీఆర్ రాలేదని రేవంత్ రెడ్డి అన్నారు. అసెంబ్లీలో జరిగే చర్చకు ఆయన హాజరు కావాలని వ్యాఖ్యానించారు. తాము అధికారంలోకి వచ్చాక నిరుద్యోగాన్ని 8.8 శాతం నుండి 6.1 శాతానికి తగ్గించామని ఆయన తెలిపారు. రాష్ట్రానికి రూ. 2.2 లక్షల కోట్ల పెట్టుబడులను తీసుకు వచ్చామని అన్నారు. పన్ను వసూళ్లలో తెలంగాణ ముందంజలో ఉందని రేవంత్ రెడ్డి అన్నారు.

**నేనెవరో తెలియకుండానే ముఖ్యమంత్రిగా చేశారా?**

గాంధీ కుటుంబంతో తనకు మంచి అనుబంధం ఉందని ఆయన చెప్పారు వారితో ఫొటోలు దిగి చూపించుకోవాల్సిన అవసరం తనకు లేదని ముఖ్యమంత్రి తెలిపారు. నేను ఎవరో తెలియకుండా తనను పీసీసీ అధ్యక్షుడిగా, ముఖ్యమంత్రిగా చేశారా? అని ప్రశ్నించారు. తాను ఎవరి ట్రాప్‌లో పడనని పేర్కొన్నారు.

**తమిళనాడు కంటే ముందే మన వద్ద సమావేశం**

లోక్ సభ నియోజకవర్గాల పునర్ వ్యవస్థీకరణ అనేది దక్షిణాదికి సీట్ల విషయంలో నష్టం చేసేదని అన్నారు. ఈ అంశంపై అఖిల పక్ష సమావేశానికి మల్లు భట్టివిక్రమార్క, జానారెడ్డి నేతృత్వంలో కమిటీని వేసినట్లు చెప్పారు. తమిళనాడులో సమావేశం కంటే ముందే మన రాష్ట్రంలో అఖిల పక్ష సమావేశం ఉంటుందని తెలిపారు. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డిని ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. అందరి అభిప్రాయ సేకరణ తర్వాతే డీఎంకే సమావేశంపై తమ వైఖరి చెబుతామని అన్నారు.

**తెలంగాణకు రావాల్సిన వాటిని కిషన్ రెడ్డి పట్టించుకోవడం లేదు**

రాష్ట్రానికి సంబంధించిన అంశాలు సాధించుకు రావాలని తాను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కోరుతున్నానని తెలిపారు. రాష్ట్రానికి రావాల్సిన వాటి గురించి కిషన్ రెడ్డి పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు ఇచ్చిన హామీల గురించి అడుగుతున్నామని చెప్పారు. రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ, కేంద్ర ప్రాజెక్టులు ఇవ్వాలని అడుగుతున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు.

**మెట్రో హైదరాబాద్‌కు గేమ్ ఛేంజర్**

మెట్రోకు కేంద్ర మంత్రివర్గం అనుమతిస్తే పనులు ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. మెట్రో విస్తరణ హైదరాబాద్ కు గేమ్ ఛేంజర్ అని రేవంత్ రెడ్డి తెలిపారు. గతంలో తమిళనాడులో మెట్రో ప్రకటనలో నిర్మలా సీతారామన్ కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. మామునూరు ఎయిర్ పోర్టుకు 253 ఎకరాల భూసేకరణ పూర్తి చేశామని తెలిపారు. మెట్రో, మూసీ ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం అనుమతిస్తే సరిపోతుందని ఆయన అన్నారు. ఈ ప్రాజెక్టుల కోసం రుణాలు ఇచ్చేందుకు బ్యాంకులు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో టిక్కెట్లు రాని వారికి అధికారంలోకి వచ్చాక న్యాయం చేస్తామని హామీ ఇచ్చామని, అందుకే పార్టీ అనుబంధ విభాగాల్లో పని చేసిన వారికి కార్పొరేషన్ పదవులు ఇచ్చామని గుర్తు చేశారు. అద్దంకి దయాకర్, విజయశాంతి, శంకర్ నాయక్‌కు ఎమ్మెల్సీలు ఇచ్చామని వెల్లడించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పదేళ్ల కాలంలో ఒక్క కొత్త పాలసీని కూడా తీసుకురాలేదని ఆరోపించారు.

## అర్ధంపర్థం లేని...



ఆధారాలు ఉంటే చూపించాలని కోరుతున్నామని చెప్పారు. సభలో లేని వ్యక్తి గురించి మాట్లాడటం కరెక్ట్ కాదని అన్నారు. అమరావతిలో జరిగింది భూకుంభకోణమని ఆరోపించారు. ఏ అంశంపై చర్చ జరిగినా సమాధానం చెప్పేందుకు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. అర్ధంపర్థం లేని ఆరోపణలు చేస్తే తాము సమాధానాలు చెప్పలేమని అన్నారు.

## విమర్శల దాడి చేస్తుంటే.. తట్టుకోలేక జగదీశ్‌రెడ్డిని...

సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ అంబేద్కర్ విగ్రహం ఎదుట బీఆర్ఎస్ సభ్యులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 'పేరుకేమో ప్రజాపాలన, ప్రజా ప్రభుత్వం అంటున్నారు. మేం ప్రజాస్వామికంగా ఉన్నామని చెప్పి.. తెల్లారిస్తే పాడిందే పాటలా.. అరిగిపోయిన గ్రామ్‌ఫోన్ రికార్డులా.. ముఖ్యమంత్రి నుంచి మంత్రుల దాకా అందరూ ఒకేమాట ప్రజాపాలన, ఇందిరమ్మ పాలన అని చెబుతరు. కానీ, నిన్న గవర్నర్ ఉభయసభల నుంచి ఉద్దేశించి చేసిన ప్రసంగంపై, అందులోని డొల్లతనంపై, చెప్పిన పసలేని విషయాలు, పచ్చిఅబద్ధాలపై మా పార్టీ తరఫున శాసనసభలో మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యుడు జగదీశ్‌రెడ్డి మాట్లాడం మొదలుపెట్టి పది నిమిషాలు కాకముందే ఆరు నిమిషాల్లోపే ఉద్దేశపూర్వకంగా అటు మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రన్నింగ్ కామెంట్రీ చేస్తూ, ఆయన ప్రసంగానికి అంతరాయం కలిగిస్తూ ఇష్టం వచ్చిన కామెంట్స్ చేశారు' అన్నారు.

**ప్రజల తరఫున ప్రభుత్వాన్ని హెచ్చరించారు..**

'జగదీశ్‌రెడ్డి ఏమాత్రం సంయమనం కోల్పోకుండా.. రాష్ట్రంలో ఎండిపోతున్న పంటలు, రాష్ట్రంలో అధోగతి పాలైన వ్యవసాయం, రైతుల కష్టాలు, జరగని రుణమాఫీ, పడని రైతుబంధుపై ఎండగట్టారు. తన పద్ధతుల్లో చాలా స్పష్టంగా ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజల తరఫున ఓ హెచ్చరిక చేశారు. అమలుకాని ఆరు గ్యారంటీలు, ఇచ్చిన 420 హామీల వాగ్దానాల భంగంపై విమర్శలతో దాడి చేస్తుంటే.. తట్టుకోలేని ప్రభుత్వం.. నీతిబాహ్యంగా, నిస్సిగ్గుగా ఇవాళ కేవలం అబద్ధాలపై ఆధారపడే బీఆర్ఎస్ సభ్యుడు జగదీశ్‌రెడ్డిని అనని మాటను అన్నట్లుగా చిత్రీకరించి సస్పెండ్ చేసే ప్రయత్నం చేశారు. జగదీశ్‌రెడ్డి ఒక్కమాట అన్‌పార్లమెంటరీ మాట సభలో మాట్లాడలేదు. అన్నదీ ఒక్కటే మాట.. స్పీకర్ గారు మాకు అందరికీ తండ్రిలాంటి వారు.. మీరు మా అందరి తరఫున అక్కడ ఉన్నారు.. మా అందరి మా హక్కులు మీరే కాపాడాలని ఆక్రోషం వ్యక్తం చేశారు. ఎక్కడ కనీసం ఒక్కమాట కూడా స్పీకర్‌ను అగౌరవంగా, పొరపాటున అనలేదు. కానీ, అనని మాటను అన్నట్లుగా.. జరగని తప్పును జరిగినట్లుగా చిత్రీకరించి మా గౌరవ సభ్యుడిని ఈ సమావేశాలు ముగిసేంత వరకు సస్పెండ్ చేస్తున్నామని.. ఏకపక్షంగా, నియంతృత్వ పోకడలతో రాష్ట్ర ప్రభుత్వం ఐదుగంటలు సభను వాయిదా వేసింది.. ఢిల్లీలో ఉన్న రేవంత్‌రెడ్డి ఆదేశం మేరకు గొంతునొక్కారు' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.



**వివరణ ఇచ్చేందుకు అవకాశం ఇవ్వలేదు..**

'మాకు కనీసం అవకాశం ఇవ్వలేదు. ఉరిశిక్ష వేసేముందు కూడా ఖైదీలకు తమ వాదన చెప్పుకునేందుకు అవకాశం కల్పిస్తారు. కానీ, జగదీశ్‌రెడ్డికి తాను చేసిన తప్పేంది.. నేను మాట్లాడిన తప్పు ఏంటీ? అనే వివరణ అడిగేందుకు అవకాశం ఇవ్వలేదు. మా నాయకుడు, తెలంగాణ సాధకుడు కేసీఆర్ మాకు స్పష్టంగా అవకాశం ఇచ్చారు. స్పీకర్ పెద్దవారు. ఆయన బాధపడి ఉంటే.. ఏం పర్వాలేదు విచారం వ్యక్తం చేయండని చెప్పారు. సభ సజావుగా జరిగేటట్టు సహకరించాలని ఆదేశాలు ఇచ్చారు. ఆ మాటను స్పీకర్, శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబుకు స్పష్టంగా చెప్పాం. మాకు మైక్ ఇవ్వండి.. మేం నిజంగానే మేం పొల్లు మాట మాట్లాడి ఉంటే.. టీవీ పెట్టి శాసనసభలో చూపెట్టండి.. సభ్యులుందరికీ చూపించండి.. అన్ని పార్టీల అభిప్రాయాలు తీసుకోవాలి. ఇలాంటి ప్రతిష్టంభన ఏర్పడ్డప్పుడు.. మూడ్ ఆఫ్ ది హౌస్ తీసుకుంటారు, అన్ని పార్టీల అభిప్రాయాలు తీసుకుంటారు' అని తెలిపారు.


**మా గొంతు నొక్కారు..** 'అవసరమైతే అన్ని స్పీకర్ చాంబర్‌లో ఒక సమావేశం పెట్టి ప్రతిష్టంభన తొలగించేందుకు ప్రయత్నం చేస్తారు. ఒకవేళ ఏదైనా మాట దొర్లిందని మీరు భావిస్తే మా సభ్యులు హుందాగా ముందుకు వచ్చి విచారం వ్యక్తం చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. మేం తప్పు చేయలేదు. ఒక్క పొల్లుమాట మాట్లాడలేదు. అయినా సరే.. స్పీకర్‌పై ఉండే గౌరవంతో.. ఆ పదవిపై ఉండే గౌరవంతో మేం అవసరమైతే విచారం వ్యక్తం చేసి.. సభ సజావుగా జరిగేందుకు సహకరిస్తామని స్పీకర్, మంత్రికి చెప్పాం. కానీ, చేయని తప్పుకు మొత్తం సెషన్ అంతా జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేశారు. హరీశ్‌రావు రిపీటెడ్‌గా అడుగుతున్నారు. మా పార్టీ తరఫున మా వాదన చెప్పనివ్వాలని.. చెప్పేది వినండి అన్నా వినకుండా.. కాంగ్రెస్ పార్టీ సభ్యులు నలుగైదుగురితో మాట్లాడించారు. వారు చెప్పిందే వేదమని.. చెప్పిందే సత్యం అన్నట్లు బుల్డోజ్ ధోరణితో.. నియంతృత్వ పోకడలతో ఈ రాష్ట్ర ప్రభుత్వం, మంత్రి శ్రీధర్‌బాబు, సీఎం రేవంత్‌రెడ్డి ఏకపక్ష నిర్ణయం తీసుకొని మా సభ్యుడి గొంతునొక్కారు' అంటూ కేటీఆర్ మండిపడ్డారు.

## చౌడేపల్లి మండల ప్రభుత్వ ఖాజీగా....
# ముఫ్తీ షేక్ అబ్దుల్ సుభాన్



పలమనేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 13: చౌడేపల్లి పుంగనూరు నియోజకవర్గ చౌడేపల్లి మండల ప్రభుత్వ కాజీగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ముక్తి షేక్ అబ్దుల్ సుభాన్ నియమితులయ్యారు ఈ మేరకు పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి చల్లా రామచంద్రారెడ్డి చౌడేపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డిలు ఆయనకు నియామక పత్రాన్ని అందించారు ఈ సందర్భంగా చౌడేముఫ్తీ షేక్ అబ్దుల్ సుభాన్ మాట్లాడుతూ తనమీద నమ్మకంతో అప్పగించిన పనిని శ్రద్ధా శక్తులతో పార్టీకి నాయకులకు మంచి పేరు తెస్తానని తెలిపారు అనంతరం చల్లా రామచంద్రారెడ్డి రమేష్ రెడ్డి ముస్లిం సంప్రదాయ ప్రకారం సత్కరించి పుష్ప గుచ్ఛాన్ని అందజేసారు కార్యక్రమంలో హమీద్ ఖాన్ ఎస్ ఎం డి గని మండల ముస్లిం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైయస్సార్ విగ్రహాన్ని పునర్ నిర్మించండి




పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 13: అన్నమయ్య జిల్లా పీలేరు జగనన్న లేఔట్ లో మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని కొంతమంది ధ్వంసం చేశారని విగ్రహాన్ని నిర్మించా లని ఎన్ఎస్యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎమ్మార్వో కు వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వం చేయని పక్షంలో తామే నిర్మించుకుంటామని అందుకు అవకాశం ఇవ్వాలని తాసిల్దార్ భీమేశ్వరరావు కోరారు. ఈ కార్యక్రమంలో సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# అనాధల మధ్యలో పుట్టినరోజు వేడుకలు



వీ.కోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 13: వి.కోట మండల వాసులు బోయకొండ, బి.జె.లక్ష్మి తమ కుమార్తె తారణ్య పుట్టిన రోజులు పిల్లలుమధ్యలో జరుపుకోవాలని ఆశాభావంతో పుట్టినరోజును ఎ1ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదర్శ పాఠశాల పిల్లలకు చాక్లెట్స్,అన్నదానం అందచేశారు. తారణ్య మరియు వాళ్ళ కుటుంబ సభ్యులకు మా ట్రస్ట్ తరఫున ధన్యవాదములు తెలియజే యడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎ1 ఫౌండేషన్ స్టేట్ జాయింట్ సెక్రటరీ జిక్రియ (సలీమ్ అహ్మద్),చిత్తూరు జిల్లా జాయింట్ సెక్రటరీ నాగరాజు జేమ్స్,కుటుంబ సభ్యులు,ఆదర్శ పాఠశాల సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# గంగ జాతరలో గువ్వల రమేష్ రెడ్డి



పలమనేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 13: చౌడేపల్లి మండలం లోని కొండామర్రి గ్రామపంచాయతీ,నాగిరెడ్డిపల్లి లో గత రెండు రోజులు గా జరుగుతున్న గంగజాతరకు నేడు చౌడేపల్లి తెలుగుదేశం పార్టి అధ్యక్షులు గువ్వల రమేష్ రెడ్డి హాజరైనాడు. ఈ సందర్భంగా అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో చంద్రమౌళి,కుమార్ రెడ్డి,బాలిరెడ్ఢి,సుబాన్ బాషా,గ్రామస్తులు పాల్గొన్నారు.

# రైతులకు డిజిటల్ శిక్షణ

పలమనేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 13: చౌడేపల్లి మండల కేంద్రంలో గల రైతుసేవా కేంద్రం 2 లో రైతులకు, రైతుసేవా కేంద్రాల సిబ్బందికి,స్కిల్ యాప్ ల పై డిజిటల్ ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మాస్టర్ ట్రైనర్ కె.చంద్రశేఖర్ మాట్లాడుతూ రైతులకు,రైతు సేవా కేంద్దాల సిబ్బందికి వాతావరణ సమాచారం గురించి అవగా హన కల్పించడం ద్వారా వాతావరణ సమాచారానికి అనుగుణంగా వ్యవసాయ పనులు చేపట్టడం,వివిధ మార్కెట్లలో వివిధ పంటల ధరలను వ్యవసాయ యాప్ ద్వారా తెలుసుకోవచ్చునని వివరించడం జరిగింది. మరియు డిజిటల్ చెల్లింపులు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయాధికారిణి జ్యోతి, మానిటరింగ్ ఆఫీసర్ శివ ప్రసాద్,శిక్షకులు చంద్దశేఖర్,వ్యవసాయ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.



## నిరభ్యంతర పోరంబోకు భూముల్లో .....
# నిర్మించుకొన్నా నివాసాల ఇండ్ల క్రమబద్ధీకరణ
## : ఆర్ డి ఓ శ్రీనివాసరాజు

కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మార్చి 13: అభ్యంతరం లేని ప్రభుత్వ పోరంబోకు భూముల్లో అక్రమంగా నిర్మించుకొన్న నివాసాల/ఇండ్లను క్రమబద్ధీకరణ చేసుకోవాలని, ఇందుకు సంబంధించి ప్రభుత్వం ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసిందని కుప్పం రెవెన్యూ డివిజనల్ అధికారి, కుప్పం వారు గురువారం ఒక ప్రకటన లో తెలిపినారు. 2019 అక్టోబర్ 15 నాటికి నిర్మించుకొన్న అన్నీ ఇండ్లకు ఈ పథకం వర్తిస్తుందన్నారు. ఈ పథకం క్రింద లబ్దిదారుల పేరుపై రిజిస్ట్రేషన్ చేయనున్నట్లు తెలిపారు. ఈ పథకం క్రింద లబ్దిదారుల పేరు పై భూమిని కేటాయించడం తో పాటు రిజిస్ట్రేషన్ చేయనున్నట్లు తెలిపారు. 150 గజలలోపు ఆక్రమించుకొన్న వారికి పూర్తి ఉచితంగా, 150 నుండి 300 గజలలోపు వరకు ప్రాథమిక ధరలో 15 శాతం చెల్లింపు షరతు తో BPL కుటుంబాలకు 50 శాతం రిజిస్ట్రేషన్ ఫీజు తో APL కుటుంబాలకు పూర్తి రిజిస్ట్రేషన్ ఫీజు తో మరియు 301 నుండి 450 గజాల వరకు BPL కుటుంబాలకు 100 శాతం చెల్లింపు షరతు 50 శాతం రిజిస్ట్రేషన్ ఫీజు తో, APL కుటుంబాలకు ప్రాథమిక ధరలో 200 శాతం చెల్లింపు షరతు తో 100 శాతం రిజిస్ట్రేషన్ ఫీజు తో, అలాగే 451 గజాల పైన ప్రాథమిక ధరకు 5 రెట్లు చెల్లించు షరతుతో పూర్తి రిజిస్ట్రేషన్ ఫీజు తో BPL, APL కుటుంబాలకు రిజిస్ట్రేషన్ చేయనున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశంను



సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# నలంద విద్యాసంస్థల ద్వారా యువత కు సువర్ణ అవకాశం.
## ఆధ్యాపకులు – రాజు గణేష్,

వీ.కోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్,మార్చి 13: వి.కోట పట్టణంలోని నలందవిద్యా సంస్థల అధినేత సుధాకర్ రెడ్డి,ఆధ్వర్యంలో నేటి యువతకు మంచి సువర్ణ అవకాశం అంది స్తున్నట్లు కళాశాల అధ్యాపకులు రాజు గణేష్ గురువారం రోజున బంగ్లావురు, పాముగానిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమంలో భాగంగా తెలియజేశారు. అందులో భాగంగా రాబోవు పబ్లిక్ పరీక్షలలో మొదటి మూడు స్థానాల లో మార్కులు వచ్చిన విద్యార్థులకు కళా శాల నందు పీజు రాయితీ ఉంటుందని తెలియజేస్తూ కార్యక్రమంలో భాగంగా పాఠ శాలలో చదువుకున్నటువంటి పదవతర గతి విద్యార్థుల అభివృద్ధి దృష్ట్యా ఆలో చించి వారికి అవసరమగు డాక్యుమెంట్ ఫైల్స్ మరియు ప్రతిభా పురస్కారాలను అందజేశారు. రాజు గణేష్ మాట్లాడుతూ జీవితంలో పాఠశాల విద్యా అన్నది చాలా ముఖ్యమైనదని అలాంటి పాఠశాల విద్య ను విద్యార్థులు సరైన మార్గంలో సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బంగ్లా ఊరు పాఠశాల ప్రధా



నోపాధ్యాయులు ప్రమీల,పాము గాని పల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీంద్రా రెడ్డి ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులను....
# ఘనంగా సన్మానించిన తలపా దామోదరం రెడ్డి

శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 13: శ్రీకాళహస్తి విభ ఇంగ్లీష్ వర్డ్ పవర్ ఛాంపి యన్ షిప్ రాష్ట్రస్థాయి,జిల్లాస్థాయి జాతీయ సైన్స్ వారోత్సవాల్లో మీకు నచ్చిన శాస్త్రవేత్త అనే అంశంపై వ్యాసరచన పోటీ లలో గెలుపొందిన విద్యార్థులను ఘనంగా సన్మానించిన తలపా దామోదరం రెడ్డి. తల పా దామోదరం రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళ హస్తి పట్టణం, కుమారస్వామి తిప్ప నందు గల మున్సిపల్ అప్పర్ ప్రైమరీ స్కూల్ నందు చదువుతున్నటువంటి విద్యార్థులు విభ ఇంగ్లీష్ వర్డ్ పవర్ ఛాంపియన్ షిప్ రాష్ట్ర స్థాయి పోటీలలో శ్రీకాళహస్తి నుంచి షేక్ అబ్దుల్ ఘని అను విద్యార్థి రాష్ట్రస్థా యిలో 3 వ ర్యాంకు సాధించడం. అదేవి ధంగా జిల్లాస్థాయి సైన్స్ వారోత్సవాల్లో భాగంగా మీకు నచ్చిన శాస్త్రవేత్త అనే అంశం పై వ్యాసరచన పోటీలలో జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకు సాధించిన షేక్



హుస్నా వారిని దుశ్శాలువాతో, విద్యా సామాగ్రి అందించి ఘనంగా సన్మానించి రానున్న రోజుల్లో చదువులో బాగా రానించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం.ఐ.ఎం పార్టీ ఇన్చార్జ్ షేక్ అన్సర్ హుస్సేన్,తిరుపతి జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి కరిముల్లా, కెకెసి నియోజకవర్గ అధ్యక్షులు ఫక్రుద్దీన్, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేందర్ రెడ్డి, శ్రీకాళహస్తి పట్టణ మైనారిటీ యువ జన అధ్యక్షులు షేక్ సలీం,ఆటో యూని యన్ ప్రెసిడెంట్ షేక్ జిలాని, మునిరాజా తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ బాల్ బ్యాడ్మింటన్ ....
# టోర్నమెంట్లో పాల్గొంటున్న ద్రావిడ విశ్వవిద్యాలయ విద్యార్థులు

గుడిపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 13:కుప్పం నియోజకవర్గం గుడిపల్లి మండలం లోని ద్రావిడ విశ్వవిద్యాలయ విద్యార్థులు బాల్ బ్యాడ్మింటన్ పురుషుల జట్టు ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్లో పాల్గొను చున్నది. ఈ టోర్నమెంట్ బెంగళూరు నార్త్ యూనివర్సిటీ కోలార్ వారి ఆధ్వర్యంలో న్యూ హరిజన్ కాలేజ్, బెంగళూరులో మార్చి:14 నుండి 16: మార్చి వరకు జరుగు తాయని ఆచార్య యశోద తెలిపారు. ఈ సందర్భంగా విశ్వ విద్యాలయ ఉపకు లపతి ఆచార్య ఎం.దొరస్వామి క్రీడాకారు లను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడలలో కూడా రాణిం చాలని తెలియజేశారు. విశ్వవిద్యాలయ కొలసచివులు ఆచార్య వి.కిరణ్ కుమార్ విద్యార్థులకు శు భాకాంక్షలు తెలియజేశారు.



## పురాతన రాతప్రతులపై .....
# అవగాహన సదస్సు రెండోరోజు కొనసాగింపు







గుడిపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 13: కుప్పం నియోజకవర్గం గుడిపల్లి మండలం లోని ద్రావిడ విశ్వవిద్యాలయంలో జ్యోతిష శాస్త్రంపై మాన్యుస్క్రిప్ట్‌లు, మల్లుపురాణం పై మాన్యుస్క్రిప్ట్, తమిళ మాన్యుస్క్రిప్ట్‌ల లో జానపద పాటలలో వలస ఇతి వృత్తాలు, మాన్యుస్క్రిప్ట్‌లలో తెర చీరల సాహిత్యం, మాన్యుస్క్రిప్ట్‌లుగా తోలు బొమ్మల వారసత్వం, కేరళలోని మలయ రాయన్ తెగ వంశ వ్యవస్థపై మాన్యు స్క్రిప్ట్ ఆధారాలు,ఇరులిగ పై డాక్యు మెంటరీ, తెలుగులో కైఫీయతులు వంటి విభిన్న అంశాలపై పత్ర ప్రదర్శనల కోసం మూడు సెషన్‌లు జరిగాయి.కైఫియత్‌లు, జనపద భారతం బిమునిపంతులు, మొద లైనవి. మొత్తం 18 పత్రాలను పండితులు సమర్పించారు. సాయంత్రం "వాతావరణ, సంఘర్షణ మరియు సాంస్కృతిక నష్టం: సంక్షోభంలో జానపద మరియు గిరిజన ఆర్కైవ్‌లను రక్షించడం" అనే అంశంపై ప్యానెలిస్టులు ఆచార్య జి.మనోజ,ఆచార్య జయధీర్ తిరుమలరావు ,ఆచార్య ఎన్. భక్తవత్సలరెడ్డి ధర్మపురి నుండి గిరిజన నాయకుడు నాగరాజన్‌తో ప్యానెల్ చర్చ జరిగింది. ఆ తర్వాత గిరిజన సామాజిక కార్యకర్తలు,కుముద హక్కిపిక్కి, నాగ రాజన్ మరియు బెళగల్ మల్లికార్జున మొదలైన వారితో ట్రైబల్ వాయిస్ ఫోరమ్ ద్వారా ఆదివాసీ సంస్కృతి గురించి మరొక సెషన్లో చర్చ జరిగింది. ఈ జాతీయ సదస్సుకు సంచాలకులుగా ఆచార్య కే శ్యామల వ్యవహరించారు.

# ముస్లింల సంక్షేమం బొజ్జల లక్ష్యం
## శ్రీకాళహస్తి ఐటీడీపీ అధ్యక్షులు షేక్ ఖాదర్



శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 13: శ్రీకాళహస్తి ముస్లీంల సంక్షేమం అభివృద్ధే లక్ష్యంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పనిచేస్తున్నారని శ్రీకాళహస్తి ఐటీడీపీ అధ్యక్షులు షేక్ ఖాదర్ తెలిపారు. ఇందుకు అసెంబ్లీలో మసీదులు, ఈద్గాలు, దర్గాలు, షాదీ మహాళ్లు, బర్రెలగ్రౌండ్ల అభివృద్ధి కోసం ప్రస్తావించడాన్ని నిదర్శనంగా పేర్కొన్నారు. గతైదేళ్ల వైసీపీ పాలనలో ముస్లీంల అభివృద్ధిని విస్మరించడమే గాక కొన్ని పరిణామాలు కించపరిచేలా చేశాయన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో సంక్షేమం కోసం చేస్తున్న ప్రయత్నాలతో ముస్లీంల అభివృద్ధి సాధ్యమనే నమ్మకం కలిగిస్తోందని తెలిపారు. ప్రస్తుతం అభివృద్ధికి నోచుకోక దుస్థితికి చేరుకున్న మసీదులు, ఈద్గాలు, దర్గాలు, షాదీ మహాళ్లు, బర్రెలగ్రౌండ్లను అభివృద్ధి పరచడానికి అసెంబ్లీ వేదికగా ప్రభుత్వం దృష్టికి ఎమ్మెల్యే తీసుకెళ్లి అవసరమైన సదుపాయాల కల్పనకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే చేసిన ప్రయత్నం సంతోష పెడుతోందని తెలిపారు. గతంలోనూ స్వర్గీయ మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి ముస్లీంల సంక్షేమం కోసం ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. ఇప్పుడు ఆయన వారసునిగా సుధీర్ రెడ్డి కూడా ముస్లీంల సంక్షేమం, అభివృద్ధికి దృష్టి సారించడం హర్షనీయమన్నారు. పవిత్ర ఈ రంజాన్ మాసంలో ముస్లీంల సంక్షేమం గురించి అసెంబ్లీలో చర్చ తీసుకు వచ్చిన ఎమ్మెల్యేగా బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి నిలిచారని తెలిపారు. ఒక ముస్లీంల సంక్షేమమే కాకుండా అన్నివర్గాల అభ్యున్నతికి ఎమ్మెల్యే కృషి అభినందనీయమని పేర్కొన్నారు.

## శ్రీకాళహస్తిలో డొక్కా సీతమ్మ....
# అన్నదాన కార్యక్రమం



శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 13: శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా ఆధ్వర్యంలో ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ స్ఫూర్తి తో శ్రీకాళహస్తి పట్టణం నందు ప్రతి గురువారం మధ్యాహ్నం బస్టాండ్ సెంటర్లో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. 35 వ వారం బస్టాండ్ సెంటర్లో అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల ఇంచార్జ్ పేట చంద్రశేఖర్,పట్టణ ప్రధాన కార్యదర్శి పేట చిరంజీవి, దినేష్, వెంకటరమణ యాదవ్, ఉదయ్, ప్రదీప్ కుమార్, దినేష్,మనీ,ముని చంద్ర, హరి, హేమంత్ కుమార్, ముని కుమార్ , సాయి, చందు, మహేష్, మహిళలు, కవిత ,శారద, గాయత్రి ,బత్తేమ్మ, పాల్గొన్నారు.

## లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు సాధించిన.....
# యోగా మాస్టర్ అయిలం సుజాత




శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 13: శ్రీకాళహస్తి వివేకానంద ఇంటర్నేషనల్ ప్రగతి యోగ కల్చరల్ అకాడమీ, అజంతా ఇంటర్నేషనల్ కల్చర్ అకాడమీ వారి ఆధ్వర్యంలో గ్లోబల్ భారత్ టాలెంట్ సమ్మిట్లో భాగంగా బెంగళూరులో జరిగిన ఓ కార్యక్రమంలో శ్రీకాళహస్తి యోగ మాస్టర్ అయిలం సుజాతకు అఖిల భారత జీవితకాల సాధన అవార్డు గ్లోబల్ భారత్ లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు అందించారు. దేశవ్యాప్తంగా సుమారు 10 సంవత్సరాల పైబడి యోగా సాధనలో సేవలందించిన మాస్టర్లకు అవార్డుల అందించారు. మాస్టర్ అయిలం సుజాత మాట్లాడుతూ ప్రాధమైన ఈ అవార్డులు సాధించడం శ్రీకాళహస్తి వాసిగా చాలా ఆనందంగా ఉందని అలాగే యోగ సాధనలో మాస్టర్ గా సుమారు 11 సంవత్సరాలు దాటి సేవలు అందించిన వారిని గుర్తించి,నాకు ఈ లైఫ్ టైం అచ్యుమెంట్ అవార్డు అందించడం చాలా సంతోషంగా ఉంది అని తెలిపారు.

## జనసేన పార్టీ ఆవిర్భావ సభకు.....
# బయలుదేరిన జన సైనికులు

వరదయ్యపాలెం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 13: జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభకు వరదయ్యపాలెం మండలం నుండి పిఠాపురంలో జరగనున్న ఆవిర్భావ సభకు గురువారం సాయంత్రం వరదయ్యపాలెం బస్టాండ్ వద్ద నుండి బస్సులో బయలు దేరిన జనసేన పార్టీ నాయకులు. జనసేన పార్టీ అధినేత రాష్ట్ర డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాలతో జయకేతనం చలో పిఠాపురం అంటూ వరదయ్యపాలెం నుండి పిఠాపురంలో జరగనున్న ఆవిర్భావ సభకు 50 మందికి పైగా జనసైనికులు బయలుదేరారు.



## హెూలీ పండుగను ప్రజలు ఆనందంగా,.......
# భద్రంగా జరుపుకోవాలి
### చిత్తూరు జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు



కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 13: హెూలీ పండుగను ప్రజలు ఆనందంగా, భద్రంగా జరుపుకోవాలని చిత్తూరు జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు, ఐపీఎస్, గారు సూచించారు. రంగుల పండుగ సంద ర్భంగా పోలీసులు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టారు.హెూలీ పండుగను సంస్కృతిని కాపాడే విధంగా, పరస్పర గౌరవంతో జరు పుకోవాలి.ఎవరైనా బలవంతంగా రంగులు చల్లడం, అసభ్యంగా ప్రవర్తించడం, మహిళ లను అసహజంగా వేధించడం వంటి ఘట నలు చోటు చేసుకుంటే తక్షణమే పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ 9440900005 లేదా 112 నంబర్‌కు సమాచారం అందించాలని మనవి.ప్రజల గమనికకు, పోలీస్ అత్యవసర నంబర్ 100 ఇకపై 112 గా మార్చబడింది. అత్య వసర పరిస్థితు ల్లో ప్రజలు 112 నంబర్‌కు కాల్ చేసి సహాయాన్ని పొందగలరు.భద్రతా చర్యలు:,హెూలీ సందర్భంగా ముఖ్యమైన ప్రాంతాల్లో పోలీసు బందోబస్తు ఏర్పాటు, మహిళల భద్రత కోసం ప్రత్యేక పోలీసు గస్తీ, మద్యం మత్తులో అల్లరి చేసే వారిపై కఠిన చర్యలు,ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ఏర్పాట్లు పౌరులందరూ బాధ్యతగా వ్యవహరించి, ఇతరులకు అసౌకర్యం కలిగించకుండా పండుగ ను సురక్షితంగా, శాంతియుతంగా జరుపుకోవాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.సెలవులు సరదాగా గడపండి - భద్రతా నిబంధనలు పాటించండి!

## క్షయ వ్యాధిపై అవగాహన



పీలేరు చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 13: అన్నమయ్య జిల్లా పీలేరు పద్మావతి నగర్ నందు క్షయ వ్యాధి పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో భాగంగా పీలేరు క్షయ వ్యాధి నివారణ అధికారి డాక్టర్ చంద్రశేఖర్ నాయక్ క్షయ వ్యాధి లక్షణాలు,రెండు వారాలు మించి దగ్గు,ఆకలి లేకపోవడం ,బరువు తగ్గడం , గల్లా లో రక్తం పడటం వంటి లక్షణాలు టీబీ జబ్బుకు చిహ్నాలు. అలాగే ప్రతి క్షయ వ్యాధి రోగికి ప్రభుత్వం ద్వారా ప్రతి నెల వెయ్యి రూపాయలు వారి బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుంది అని వివరించారు. కావున పై తెలిపిన లక్షణాలు ఉన్న వారు దగ్గరలోని గల్లా పరీక్ష చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీబీ యూనిట్ పర్య వేక్షకులు పవన్ కుమార్,తలపుల పర్యవేక్షకులు కుసుమ కుమారి, ఆరోగ్య కార్యకర్థలు విజయ, దానంజ యమ్మ, వెంకటరత్నం,సోజన్య,ఆశ కార్యకర్తలు, సునీత,సంధ్య,రాణెమ్మ,ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.?

## తిరుమలలో నెయ్యి కష్టాలు

తిరుమల : తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ప్రసాదాలకు నెయ్యి సేకరణ రోజు రోజు కష్టంగా మారుతోంది. సరిపడా నెయ్యి అందుబాటులో లేకపోవడంతో ప్రసాదాల తయారీలో ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తోంది. మరోవైపు నెయ్యి కొరతను పసిగట్టిన అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇతర సంస్థల నుంచి నెయ్యి సేకరణకు చర్యలు తీసుకుంటున్నారు.తిరుమల శ్రీవారి ప్రసాదం (లడ్డూ) అంటే ఇష్టపడని వారు ఉండరు. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా ఆ మాటకొస్తే ప్రపంచ వ్యాప్తంగా శ్రీవారి ప్రసాదానికి ప్రియులు ఉన్నారు. శ్రీవారి ప్రసాదమంటే అమృతంగా భావించిన వారు ఉన్నారు. ఆ ప్రసాదం దొరకడం కూడా పూర్వ జన్మ శుక్రుతమనుకునేవారు కూడా ఉన్నారు. ప్రపంచ అభిమానులు ఉన్న ఈ శ్రీవారి ప్రసాదం తయారీ చేయడానికి కీలకమైన పదార్థం నెయ్యి ఇప్పుడు తగినంత అందుబాటులో లేదు. నెయ్యి సేకరణ కష్టంగా మారింది. గత పది రోజులుగా టీటీడీ ఆధీనంలో ఉన్న తిరుమలతో పాటు తిరుపతి, పరిసర ఆలయాలకు సరిపడా నెయ్యి సరఫరా జరగటం లేదు. దీంతో శ్రీవారి ప్రసాదం తయారీలో ఇబ్బందులు తలెత్తున్నాయి.శ్రీవారి ప్రసాదం విషయంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత పెద్ద ఎత్తున రగడ జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీవారి ప్రసాదం లడ్డూ తయారీకి వాడే నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసిందని ప్రకటన చేశారు. దీంతో ఈ అంశం రాష్ట్రంలో సంచలనం అయింది. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాన్ ఏకంగా దీక్ష చేయడం, అలాగే తిరుమల వెళ్లి బహిరంగ సభ పెట్టి సనాతన ధర్మ పరిరక్షణను కీలక వ్యాఖ్యలు చేశారు. అలాగే మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి కూడా తిరుమల వెళ్తానని ప్రకటించడం, అప్పుడు డిక్లరేషన్ అంశం తెరపైకి రావడం, ఆ తరువాత అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఉండేందుకు ఆయన తిరుమల పర్యటన రద్దు చేసుకున్నారు. టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తిరుమల వెళ్లి ప్రమాణం చేయడం, పోలీసులు అడ్డుకోవడం ఇలా కొన్ని రోజుల పాటు రాష్ట్రంలో ఇదే అంశం చర్చ జరిగింది. అయితే చివరికి సుప్రీం కోర్టు జోక్యం చేసుకోవడంతో రాష్ట్రంలో చర్చకు పుల్‌స్టాప్ పడింది. ప్రస్తుతానికి సీబీఐ నేతృత్వంలోని సిట్ విచారణ జరుపుతుంది.ప్రస్తుతం శ్రీవారి ప్రసాదం లడ్డూ తయారీకి వాడే నెయ్యి కొరత ఏర్పడింది. తిరుమలలో రోజూ ప్రసాదాల తయారీకి 14 టన్నుల నెయ్యి అవసరం అవుతుంది. ప్రస్తుతం టీటీడీకి కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ (కేఎంఎఫ్), ఢిల్లీకి చెందిన ఆల్ఫా కంపెనీలు నెయ్యి సరఫరా చేస్తున్నాయి. కెఎంఎఫ్ నుంచి వచ్చే ఒక్కొక్క లారీలో 40 నుంచి 50 టన్నుల నెయ్యి ఉంటుంది. దీని నాణ్యతను ల్యాబ్‌లో నిర్ధారించేందుకు దాదాపు రోజున్నర (36 గంటల) పడుతుంది.గతంలో టీటీడీ నెయి నిల్వ కేంద్రంలో ముందస్తుగా 40 నుంచి 50 టన్నుల నెయ్యి నిల్వ చేయడంతో కొరత సమస్య రాలేదు. కానీ ప్రస్తుతం అలా జరగటం లేదు.

## ఘనంగా తొలి మహిళా ....
# కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ జయంతి
### ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పీఎస్ మునిరత్నం






కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 13: తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రామాయణాన్ని సంస్కృతం నుండి తెలుగులోకి అనువదించిన కుమ్మరుల ఆడపడుచు , తొలి తెలుగు మహిళా, "కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ"గారి జయంతి సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాలానుసారం మొట్టమొదటిసారిగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా మరియు కుమ్మర శాలివాహన జిల్లా సాధికార కన్వీనర్ ఉదయ్ కుమార్ వడయార్ ఆధ్వర్యంలో కుప్పం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మొల్లమాంబ గారి జయంతి ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు మరియు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పిఎస్ మునిరత్నం మాట్లాడుతూ కుమ్మరి మొలమామ గురించి ఆమె రామాయణాన్ని సంస్కృతం నుండి తెలుగులోకి అనువదించారని మరియు కుమ్మర కులస్తుల గురించి వారి యొక్క కుల వృత్తుల గురించి గొప్పగా చెప్పారు. చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వంలో వాళ్ళ కుల వృత్తులను ప్రోత్సహిస్తూ వారికి అన్ని ఆదుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి. మనోహర్, కుప్పం మున్సిపల్ అధ్యక్షులు రాజ్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి గోపీనాథ్, క్లస్టర్ సతేంద్ర శేఖర్ మరియు జనసేన అధ్యక్షుడు నరేష్ ,మాజీ ఎంపీపీ డాక్టర్ వెంకటేష్,విస్తీర్ణ కమిటీ సభ్యులు కన్నన్, కొత్తపేట యూనిటీగా అప్పు,టిఆర్ఎస్ మునియప్ప బిటిఎఫ్ విజయ్, గోనుగురు రవి,జయలక్ష్మి, కుమ్మర శాలివాహన కుల పెద్దలు సాంబరాజు ఒడియా శికామణి ఒడియా మురుగన్ ఒడియా మూర్తి ఒడియా తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 2025 లో జరిగిన ద్వితీయ ఎంబిబిఎస్ పరీక్షల్లో .....
# పి ఈ ఎస్ మెడికల్ కళాశాల విద్యార్థుల అద్భుత ప్రదర్శన



కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 13: డా.ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ, విజయవాడ ఆధ్వర్యంలో జనవరి 2025 లో నిర్వహించిన ద్వితీయ ఎంబిబిఎస్ పరీక్షల్లో కుప్పం పి ఈ ఎస్ మెడికల్ కళాశాల (పి ఈ ఎస్ ఐ ఎం ఎస్ ఆర్) విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారు. మొత్తం ఉత్తీర్ణత శాతం: 91.10% (146లో 133 మంది ఉత్తీర్ణత) ఈ ఫలితాలు విద్యార్థుల కృషి, అధ్యాపకుల నిబద్ధత, మరియు కళాశాల విద్యా ప్రమాణాలను ప్రతిబింబిస్తున్నాయి. డిస్టింక్షన్‌లు:16,ఫస్ట్ క్లాస్: 67,సెకండ్ క్లాస్: 50 ,పి.ధార్మిక శ్రేష్ఠ (81% ), ఆస్తా గోల్ (80% ), పి.లక్ష్మి మానస (80% ), ఎం. భవిష్య (80% ), పి శ్రీ దీప్తి (80% ) టాపర్లుగా నిలిచారు.పి ఇఎస్ మెడికల్ కళాశాలయాజమాన్యం, డీన్ %ఒ% ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు ఉతీర్ణత సాధించిన విద్యార్థులకు హృద య పూర్వక అభినందనలు తెలియజేస్తూ, వారి భవిష్యత్తు వైద్య వృత్తిలో మరింత సఫలతలు సాధించాలని ఆకాంక్షిస్తున్నారు.

## హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చినా అధికారులు అడ్డుకుంటున్నారు అంటూ.....
# ఆవేదన వ్యక్తం చేసిన సంఘమిత్ర రేష్మ భాను



IN THE HIGH COURT OF ANDHRA PRADESH AT AMARAVATI
(Special Original Jurisdiction)

FRIDAY, THE TWENTIETH DAY OF SEPTEMBER
TWO THOUSAND AND TWENTY FOUR

PRESENT

THE HONOURABLE SRI JUSTICE SUBBA REDDY SATTI

WRIT PETITION NO: 19001 OF 2024


Between:

1. S RESHMA BHANU, W/o. Mohammada Javid, Aged about 28 years, Occ-Sangamithra/Resource Person, R/o. 11-37, 9th Ward, Model Colony, Kuppa Municipality, Chittoor District.

...Petitioner

AND

1. THE STATE OF ANDHRA PRADESH, rep. by its Principal Secretary, Department of Municipal Administration and Urban Development, Secretariat Buildings, Velagapudi, Amaravati, Guntur District.



కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మార్చి13 : హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చిన తన విధులకు అధికారులు అడ్డుపడుతున్నారంటూ కుప్పం పట్టణం దలవాయి కొత్తపల్లి మూడవ సెగ్మెంట్ సంఘమిత్ర రేష్మ భాను ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గురువారం ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా సంఘమిత్రగా తను ఎటువంటి అభియోగాలు లేకుండా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అయితే గత కొంతకాలంగా తనను విధుల నుండి తొలగించాలన్న ఉద్దేశంతో కొంతమంది తన విధులకు అడ్డుపడుతున్నట్టు తెలిపారు. ఈ విషయమై తను హైకోర్టును ఆశ్రయించగా తన విధులు తాను సక్రమంగా నిర్వహించుకునేలా హైకోర్టు వారు స్టే ఆర్డర్ ఇవ్వడం జరిగిందన్నారు. హైకోర్టు ఉత్తర్వుల మేరకు విధులు నిర్వహించుకోవాల్సిందిగా కుప్పం మున్సిపల్ కమిషనర్ సైతం సూచించినట్టు తెలిపారు. అయినా మెప్మా అధికారి మాత్రం తన విధులకు అడ్డుపడుతూ, తనకు అండగా ఉన్న మహిళ గ్రూపు సభ్యులను ఇబ్బందులకు గురి చేస్తున్నట్టు ఆరోపించారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులు గుర్తించి, తనకు, తనకు అండగా ఉన్న మహిళా గ్రూపు సభ్యులకు న్యాయం చేయవలసిందిగా కోరారు.

# అంగరంగ వైభవంగా పెద్దపులి గంగమ్మ తొలిపూజ.



వి.కోట,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మార్చి 13: వి.కోట మండల పరిధిలోని గుమ్మి రెడ్డిపల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా అమ్మవారి విగ్రహాన్ని పంచాయతీలోని ఏడు గ్రామాల లో ఉన్నటువంటి దేవాలయంలో విశేష పూజలు చేసి గుమిరెడ్డిపల్లిలో నిర్మించు చున్న శ్రీ పెద్దపులి గంగమ్మ దేవాలయం దగ్గరికి ఊరేగింపుగా తీసుకొచ్చారు. గురు వారం ఉదయం పట్టణంలోని శ్రీదుర్గామాత ఆలయం వద్ద మొదటి పూజలందుకున్న గంగమ్మ తల్లి బైసుకుప్పం,ఎర్నపల్లి, పాతూరు,పాముగనిపల్లి, కొత్తచిన్నేపల్లి, వేణుగోపాలపురం మీదుగా గుమ్మిరెడ్డి పల్లికి చేరుకుంది. గ్రామాల్లోని భక్తాదులు అడుగడుగునా అమ్మవారికి మంగళ హార తులతో బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్ర మంలో ఏ ఎస్ పురుషోత్తం చౌదరితో పాటు గ్రామ పెద్దలు,ఎస్ ఆర్ మోహన్ రెడ్డి,నారాయణ రాజు,జయరామరాజు, రత్నంరాజు,మునిరత్నంరాజు,శ్రీనివాసులు రెడ్డి,నారాయణరెడ్డి, వెంకటరమణ, జయరాం రెడ్డి, రూప్ కుమార్ రాజు, భరత్,శంకర్ రెడ్డి,రామరాజు,ఎస్ ఆర్ కుమార్ రాజు,నాగభూషణం రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి,భాస్కర్ రెడ్డ మరియు గ్రామంలోని అన్ని కుటుంబస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కనిపించకుండా పెరిగిన...
# లిక్కర్ ధరలు



నెల్లూరు : ఏపీలో మద్యం ధరల్లో మతలబు జనాలకు తెలిసొచ్చింది. కొద్ది రోజుల క్రితం మద్యం విక్రయాల్లో కమిషన్ చెల్లింపు కోసం బాటిల్‌పై రూ.10 అదనంగా వసూలు చేసేందుకు ఎక్సైజ్ శాఖ అనుమతించింది. మద్యం ధరల పెంపుపై విమర్శలు రావడంతో ప్రభుత్వం కూడా స్పందించింది. మద్యం బాటిళ్ల గరిష్ట ధరలపై అప్పట్లో ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్‌కుమార్ ప్రకటన కూడా చేశారు. కేవలం రూ.10 మాత్రమే పెరిగినట్టు చెప్పారు. ప్రస్తుతం మద్యం దుకాణాల్లో మాత్రం బాటిల్ పరిమాణం బట్టి అదనపు ధరలు వసూలు చేస్తున్నారు.మద్యం ధరల పెంపుపై ఎక్సైజ్ కమిషనర్ ధర పెరుగుదల కేవలం రూ.10 మాత్రమేనని వివరణ కూడా ఇచ్చారు. బ్రాండ్ లేదా పరిమాణంతో సంబంధం లేదని చెప్పారు. మద్యం క్వార్టర్/హాఫ్/ఫుల్ బాటిల్ అనేదానితో సంబంధం లేకుండా, అన్ని బాటిళ్లపై రూ.10 మాత్రమే పెరిగిందని చెప్పారు.మద్యం ధర రూ. 15, రూ 20 పెరిగిందనేది అవాస్తవమని, అపోహలకు గురి కావొద్దని అప్పట్లో విజ్ఞప్తి చేశారు. మద్యం ధరల వివరాలను అన్ని షాపుల్లో ప్రదర్శించాలని దుకాణదారులకు ఆదేశాలు జారీ చేయనున్నట్లు ప్రకటించారు.కమిషనర్ ప్రకటనకు ప్రస్తుతం వసూలు చేస్తున్న మద్యం ధరలకు పొంతన లేదని క్లారిటీ వచ్చేసింది. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత ఏడాది అక్టోబర్ 16 నుంచి ప్రైవేట్ మద్యం దుకాణాలు మొదలయ్యాయి. అదే సమయంలో రెండు పాపులర్ బ్రాండ్ల మద్యం ధరల్ని రూ.40 వరకు తగ్గించారు. ప్రముఖ సినీ నటుడు బ్రాండింగ్ చేస్తున్న బ్రాందీతో పాటు మరో రెండు రకాల విస్కీ ధరల్ని గణనీయంగా తగ్గించారు. రూ.220 క్వార్టర్ బ్రాందీ ధరను రూ. 180కు తగ్గించారు. మరో ప్రముఖ బ్రాండ్ విస్కీ ధరను కూడా తగ్గించారు. గత ఐదేళ్లలో పాపులర్ బ్రాండ్ల మద్యం కొరత ఏపీలో తీవ్రంగా ఉండేది. ఈ క్రమంలో ప్రైవేట్ మద్యం దుకాణాల్లో అన్ని బ్రాండ్లను అందుబాటులోకి తెస్తున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది.ఏపీలో మద్యం ధరల్ని తగ్గిస్తామని, నాణ్యమైన మద్యాన్ని అందుబాటులోకి తెస్తామని ఎన్నికలకు ముందు కూటమి పార్టీలు విస్తృతంగా ప్రచారం చేశాయి. రాష్ట్రంలో నాసిరకం మద్యం విక్రయిస్తున్నారని, ధరల్ని అదుపు చేస్తామని విస్తృత ప్రచారం చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు మూడు పాపులర్ బ్రాండ్ల ధరలు మాత్రమే కాస్త తగ్గాయి. 2019 మే నాటికి ఉన్న ధరలతో పోలిస్తే ప్రస్తుతం మద్యం ధరలు దాదాపుగా రెట్టింపు అయ్యాయి. దాదాపు రూ.30వేల కోట్ల ఆదాయం ప్రభుత్వానికి మద్యం ద్వారా లభిస్తోంది. ఈ క్రమంలో మద్యం ద్వారా వచ్చే ఆదాయాన్ని కోల్పోతామనే ఉద్దేశంతో ధరలు తగ్గించడానికి ప్రభుత్వం సాహసించలేదు.గత ఐదేళ్లలో మద్యం వ్యాపారం నేరుగా ప్రభుత్వమే నిర్వహించింది. దీంతో కమిషన్లు చెల్లించాల్సిన అవసరం లేకుండా పోయింది. కూటమి ప్రభుత్వం మద్యం విక్రయాలను ప్రైవేట్ వ్యాపారులకు అప్పగించడంతో వారికి కమిషన్ చెల్లించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో ప్రభుత్వం ఇస్తానన్న కమిషన్‌కు చెల్లిస్తున్న దానికి పొంతన లేక పోవడంతో వ్యాపారులు ఆందోళన బాట పట్టారు. దీంతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా మద్యం ధరల్ని పెంచారు.క్వార్టర్ బాటిల్ ధర రూ.10 పెంచినట్టు చెప్పినా, ప్రస్తుతం ప్రతి క్వార్టర్‌కు అదనంగా రూ.10వసూలు చేస్తున్నారు. హాఫ్ బాటిల్‌కు రూ.20, ఫుల్ బాటిల్ ధరపై రూ.40 చొప్పున కొత్త ధరల్ని ముద్రించి విక్రయిస్తున్నారు. ప్రస్తుతం ఏపీలో బీరు, రూ 99 మద్యం సీసాలపై ఎటువంటి పెంచలేదు2023-24లో దాదాపు రూ.36వేల కోట్ల రుపాయలు ప్రభుత్వానికి ఆదాయంగా లభించింది. ఇందులో డిస్టిలరీలకు చెల్లించిన డబ్బుతో పాటు ఉద్యోగుల జీతాలకు పోగా రూ.28-30వేల కోట్ల రుపాయల ఆదాయం ప్రభుత్వానికి సమకూరింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఎక్సైజ్ ఆదాయంపై స్పష్టత రావాల్సి ఉంది.మద్యం దుకాణాల్లో విక్రయాలకు 20శాతం కమిషన్ లభిస్తుందని ప్రచారం చేయడంతో పోటీ పడి దరఖాస్తులు చేశారు. ఈక్రమంలో లిక్కర్ వ్యాపారంలో పెట్టుబడులకు తగిన విధంగా లాభాలు రావడం లేదని వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత డిసెంబర్‌లో కమిషన్ పెంచకపోతే అమ్మకాలు నిలిపివేస్తామని అల్టిమేటం కూడా ఇచ్చారువ్యాపారులకు 14శాతానికి మార్జిన్ పెంచడం వల్ల రూ.వెయ్యి కోట్ల వరకు ప్రభుత్వం కోల్పోతుందని దీని స్థానంలో ధరలు పెంచాలని ఎక్సైజ్ శాఖ పలు ప్రతిపాద నలు సిద్ధం చేసింది. గరిష్ట చిల్లర ధర రూ.150 దాటిన బ్రాండ్లపై రూ.10 ధర పెంచాలని ప్రతి పాదన రెడీ చేసింది. మద్యం బ్రాండ్లలో అన్ని కేటగిరీలకు 14శాతం మార్జిన్ ఇచ్చి , రూ.150 ఖరీదు దాటిన బ్రాండ్లపై రూ.10 పెంచితే ప్రభుత్వానికి రూ.135 కోట్లు మాత్రమే నష్టం అని లెక్కలు వేసింది. అయితే ప్రస్తుతం ప్రతి క్వార్టర్‌కు రూ.10 చొప్పున ధర పెంచి విక్రయిస్తున్నారు.క్వార్టర్ రూ.99 బ్రాండ్లు మినహా అన్నిటి పై రూ.10 పెంచి, 14శాతం మార్జిన్ ఇస్తే ప్రభుత్వానికి రూ.320 కోట్లు అదనంగా లభిస్తుంది. రూ.150 దాటిన బ్రాండ్లపై రూ.10 పెంచి మార్జిన్ను రెండు కేటగి రీల్లో 10.5, 14 శాతాలుగా అమలుచేస్తే రూ.220 కోట్ల ఆదాయం పెరుగుతుందని లెక్కలు వేస్తున్నారు. తాజా ధరలతో దుకాణాలకు చెల్లించాల్సిన కమిషన్ వెయ్యి కోట్లను మద్యం తాగే వారి నుంచి వసూలు చేస్తున్నట్టు స్పష్టమైంది.

## తమిళనాడు హెూసూరు లో....
# జనసేన ఆవిర్భావ దినోత్సవం

హెూసూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 13: జనసేన 12వ ఆవిర్భావ దినోత్సవము సందర్భంగా తమిళనాడు హెూసూరు లో తమిళనాడు జనసేనా టీం తరపున ఉచితంగా వృద్ధాశ్రమంలో 70 మందికి హెయిర్ కటింగ్ మరియు అన్నదనం చేయబడింది, ఈ యొక్క కార్యక్రమం తమిళనాడు జన సైనికుడు ప్రదీప్ & వారి టీం తరపున జరిగింది,




OWNER AND PUBLISHED BY DAMA VIJAYAKUMAR, PRINTED AT VIJAY PUBLISHERS AND PRINTERS
D.No. 1-176, ANJUR Village & Post, K.V.B.PURAM Mandal, PIN:517643, Thirupati District A.P. Mobile: 9440352036